తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## ఘనంగా వైఎస్సార్ వర్థంతి

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతిని వైఎస్సార్ టిపి మండల అధ్యక్షుడు తాడోజు జనార్ధనాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మొరసకుంటా తాండలో మండల పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు పేద ప్రజలకు, విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదేనని అన్నారు. అనంతరం బీదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదా నాయక్, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, చిరు నాయక్, సురేష్ నాయక్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన బిజెపి నాయకులు

**దేవరకొండ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ,మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తండ్రి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో శుక్రవారం దేవరకొండకు చెందిన బిజెపి నాయకులు స్వగృహమైన హుజూరాబాద్ లోని కమలాపూర్ గ్రామానికి వెళ్లి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ వలసని వెంకన్న, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, ఓబీసీ మోర్చా నాయకులు చండీశ్వర్, చిలక రాజు శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 12వ వార్డులో రూ. 7 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు, రూ. 10 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు, రూ. 18 లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ స్మశాన వాటిక నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు, దేవరకొండ పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు అవసరమైన రోడ్లు , డ్రైనేజీలు, నిర్మిస్తున్నామన్నారు. దేవరకొండ పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. దేవరకొండ పట్టణానికి తగ్గట్టుగా సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కృష్ణయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, కమిషనర్ వెంకటయ్య , స్థానిక కౌన్సిలర్ షాగు ఫనాజ్ ఇలియాస్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సైదులు, తౌపిక్ ఖాద్రి, జయ ప్రకాష్, ఏఈ రాజు, ఇలియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి దిగి నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

**నాగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా 40వ రోజు నాగారం మండలానికి చెందిన వీఆర్ఏలు విన్నూత పద్ధతిలో చెరువులోకి దిగి ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దాసరి రమేష్ మాట్లాడుతూ 40 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడం బాధాకరమైన విషయమని అన్నారు. తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం ఎన్ని రోజులు ఆలోచన చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ అశోక్ అనిత మహేశ్వరి కల్పన శోభన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలమూత్ర విసర్జనలు నిర్మూలించాలి: ఎంపీడీవో

**నాగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



గ్రామంలో ప్రతి కుటుంబం టాయిలెట్స్ నిర్మించుకొని బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనకు సహకరించాలని సర్పంచ్ పేరాల సరిత యాదగిరి అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఓడిఎఫ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీడీవో ఉమేష్, మారయ్య, పంచాయతీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ దంపతులు

**యాదగిరిగుట్ట/ రాజాపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



వినాయక నవరత్నచాల సందర్భంగా కొలువుతీరిన గణనాధులు శుక్రవారం ప్రత్యేక పూజలు అందుకున్నారు. యాదగిరిగుట్ట, రాజపేటలో పలువురు ప్రత్యేక పూజలు చేయగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ రఘునాథపురంలో పాల్గొన్నారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ సంతోషిని దంపతులు కుటుంబ సభ్యులు పూజలు చేశారు. ఆలయ అర్చక స్వామి చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాదశర్మ మంత్రోచ్ఛారణలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం భక్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం మాజీ ఎమ్మెల్యే

**రాజాపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండే రఘునాథపురం ఆర్యవైశ్యులు మండల ఏర్పాటు కోసం వంట వార్పు నిర్వహించి దీక్షలో పాల్గొనడం అభినందనీయమని రానున్న రోజుల్లో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం ముందుండ నున్నట్లు మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ తెలిపారు. శుక్రవారం రాజపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఏర్పాటు కోసం జేఏసీ చేస్తున్న దీక్షలో వంట వార్పు చేయగా ఆయన పాల్గొని సంఘీభావం తెలిపిన సందర్భంగా మాట్లాడారు .ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు గందేశంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, రాజపేట ఉపసర్పంచి పట్టణ అధ్యక్షులు బిజిగం రాజశ్వర్ గుప్తా, వెంకట్ లింగం, శ్రీధర్, నగేష్, వీరేశం, ఈశ్వర్, నర్సింలు, లింగం ,నాగరాజు, ఉప్పల రమేష్ ,నంగునూరు కృష్ణమూర్తి ,జేఏసీ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి మర్రి వద్ద రఘునాథపురం ఆర్యవైశ్యుల దీక్ష ,వంట వార్పు

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



రఘునాథపురంను మండలంగా ప్రకటించాలని కోరుతూ పొట్టిమర్రి వద్ద 24వ రోజు శుక్రవారం నిర్వహించిన జేఏసీ దీక్షకు రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. వంటావార్పు చేసి దీక్షకు ,ఉద్యమానికి బలాన్ని చేకూర్చారు .ఈ కార్యక్రమంలో రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందే శంకర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, వెంకట్ లింగం, శ్రీధర్ ,నగేష్, వీరేశం, ఈశ్వర్, నర్సింలు, లింగం, నాగరాజు ,ఉప్పల రమేష, నంగునూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. జేఏసీ సందర్భంగా రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాజపేటలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభం

**రాజపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ భరత్ ప్రత్యేక శ్రద్ధతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభమ య్యాయి. శుక్రవారం ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ శ్రీశైలం, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, డాక్టర్ వంశీకృష్ణ ,రాజేందర్ నాయక్, భరత్ కుమార్, ప్రేమలత, మంజుల ఇతర సిబ్బంది పాల్గొన్నారు .మొదటి రోజు ఐదుగురు మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ తెలిపారు.

## నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్



**సూర్యాపేట, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

లాభదాయక పంట సాగు పై వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో రైతులకు అందుతున్న పలు పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రస్తుతము అమలవుతున్న పథకాల పై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడకూడా పంట వివరాల నమోదు (ఇ్పున్వీ్జనీనీతినిణ) పక్కాగా ఆన్లైన్ లో నమోదు చేయాలని, పంటల సాగు ముమ్మరంగా జరుగుచున్న ఈ సీజనులో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు , జిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని అలాగే రైతు వేదికల ద్వారా లాభదాయక పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సలహాలు, సూచనలు రైతులకు అందించాలని ఆదేశించారు. ఈ సీజన్ లో రైతులకు ఎటువంటి కొరత లేకుండా ఎరువులను అన్ని మండలాలలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం క్లస్టర్స్ వారీగా రైతులకు అందుతున్న పలు పథకాలపై అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయాధికాలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం



### ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే గట్టి పునాది అని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 12వ వార్డులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు, టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కృష్ణయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ షాగు ఫనాజ్ ఇలియాస్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ , సైదులు, తౌపిక్ ఖాద్రి, ఇలియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలి .సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా .నరసింహారెడ్డిరంగారెడ్డి

**దేవరకొండ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**




జిల్లా శంషాబాద్ లో సెప్టెంబర్ 4 నుండి 7 వరకు తెలంగాణ రాష్ట్ర 3 వ మహాసభలకు పార్టీ నాయకులు , కార్యకర్తలు బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు, ఈ సమావేశంలో గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, మండల కార్యదర్శి కేశవరెడ్డి, నూనె రామస్వామి, సుదర్శన్ రెడ్డి, వలమల ఆంజనేయులు, ఎండి వహాబ్, నూనె వెంకటేశ్వర్లు, చలమంద రాయుడు, పల్లె మధు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రహదారి .అడుగడుగున గుంతలు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**భూదాన్ పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లి పెద్ద చెరువు కట్ట రహదారి అధ్వానంగా మారింది. వర్షాలకు రోడ్డు గుంతలు గా ఏర్పడి గోతులను తలపిస్తున్నాయి. గుంతల తో ప్రయాణం నరకంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వాహనదారులు హ డలెత్తుతున్నారు. దీంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతునా న్నరు. ఈ రహదారి గుండా రె వనపల్లి, గౌస్ కొండ, పెద్ద రావులపల్లి, శివారెడ్డి గూడెం, రామలింగం పల్లి, ఇంద్రియాల, పరిసర గ్రామాల వెళ్లేందుకు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. వాహనదారులు గుంతలు తప్పించబోయి ప్రమాదా ల బారిన పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పోచంపల్లి కి వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల ప్రజలు నిత్యం రావడం పరిపాటి. వర్షం పడితే ఈ రహదారి చిత్తడి చిత్తడే. ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి న దుస్థితి నెలకొంది. రాత్రి వేళలో ప్రయాణిం చే0దుకు వాహనదారులు జంకుతున్నారు. ఈ రోడ్డు విషయమై ఈ ప్రాంత ప్రజాప్రతి నిధులు, అధికారులకు విన్నవించినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రపంచ పర్యాటక ఉత్తమ గ్రామంగా పేరొందిన పోచంపల్లి ని చెరువు కట్టను వెడల్పు చేసి మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాల్సి న అవసరం ఉంది. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారులు తగిన చర్య లు తీసుకొని చెరువు కట్ట రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నా రు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో గురుకుల హాస్టల్ తనిఖీ

**రాజపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్ లలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్టిలో ఉంచుకొని రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(బాలుర)ను బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. అక్కడ పిల్లలకు ఉన్న వసతులు,పరిసరాల పరిశుభ్రత, వారికి గల ఇబ్బందులు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, దుస్తుల పంపిణీ,విద్యా బోధన మొదలగువాటిని అడిగి తెలుసుకుని సమస్యలను గుర్తించి వాటి పరిస్కార మార్గాలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లలతో పాటు కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొమ్ము సరిత నియోజకవర్గ కోశాధికారి భూపతి మోహన్, నియోజకవర్గ నాయకులు గంధమల్ల లింగస్వామి, రాజాపేట మండల కో కన్వీనర్ కొమ్ము ప్రకాష్, ఆలేరు మండలా ధ్యక్షులు సంగి నవీన్, రాజపేట సెక్టార్ కమిటీ సభ్యులు కలకుంట్ల కొమురయ్య ,వెంకటాపురం అశోక్ , మండల నాయకులు జంగ శ్రీకాంత్ ,పట్నం గణేష్ ,భూపతి నాగరాజు బచ్చాల శేఖర్ ,ముచ్చనపల్లి సుధాకర్ ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురం మండలంగా ఏర్పాటు చేసుకుందాం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**రాజాపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



ముఖ్య మంత్రి తలచుకుంటే ఒక్క నిమిషంలో రఘునాథపురం మండలం అవుతుందని, న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం గవర్నర్‌ను కలిసి సాధించుకుందామని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తెలిపారు. రాజపేట మండలం పొట్టిమర్రి వద్ద జేఏసీ ఆధ్వర్యంలో 24 రోజులుగా రిలే దీక్ష చేస్తున్న సందర్భంగా శుక్రవారం ఆయన బిజెపి శ్రేణులతో కలిసి సంఘీభావం తెలిపిన సందర్భంగా మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో మరికుప్పల గ్రామాన్ని ఆరు గ్రామాలతో కలిపి మండలంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు .పరిపాలన సౌలభ్యం ప్రజలందరికీ న్యాయం జరిగేందుకు 12 గ్రామాలతో కూడిన రఘునాథపురంను వెంటనే మండలంగా ప్రకటించాలని న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరు అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రమేష్ ,కొన్ని విజయ్ కుమార్, చింతం వేణు సాగర్ బి శేఖర్ చల్మల్లపల్లి లక్ష్మణ్ ఇతర నాయకులు ఉన్నారు.

## పేదల పెన్నిధి సిఎం సహాయనిధి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వంద మంది పై చిలుకు లబ్దిదారులకు 37 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి అనుకూలించక మెరుగైన వైద్యం పొందలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పెన్నిధి అని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్ పావని, చిరుమర్తి యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాంరెడ్డి, శంకర్, నాయకులు కొండూరు శేఖర్, పసునూరి శ్రీనివాసులు, మల్లేషం, ఎల్లేష్, సైదులు, సత్తిరెడ్డి, కనుకు అంజయ్య, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేశ్ , చాంద్ పాషా మరియు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటాం..మంత్రి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చేతిని కోల్పోయిన మాండ్ర హెల్పర్ జడిగ సందీప్‌ను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం హైద్రాబాదు నుండి నల్లగొండ వెళుతూ మార్గమధ్యలో నార్కట్‌పల్లి వివేరాలో కొద్ది సేపు సేదదీరారు. మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రమాదంలో అవయవం కోల్పోయిన సందీప్ ఆర్థిక పరిస్థితిని, కుటుంబ నేపథ్యాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందిస్తూ తప్పక ఆదుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి స్పందనకు మాండ్ర గ్రామ శాఖ అధ్యక్షుడు అల్దాసు మహేశ్, ఉపేందర్ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బాంధవుడు, పేదల పెన్నిది వైఎస్అర్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 2ః**



రైతు బాంధవుడు, పేదల పెన్నిది అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం హాలియాలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో వైఎస్అర్ 13వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైఎస్అర్ ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చారని, అరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల హృదయాల్లో చెరగని స్థాణం సంపాదించుకున్న ప్రజల మనిషి, మరుపురాణి మహానేత డాక్టర్ వైఎస్అర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొయినుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, కుందూరు రాజేందర్‌రెడ్డి, తక్కళ్లపల్లి సైదులు, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు, జగన్, కమతం రామాంజిరెడ్డి, హనుమంతరావు, చలకాని గోవర్ధన్‌రెడ్డి, విద్యార్థి సంఘ నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసం కార్యక్రమాలు నిర్వహించాలి



హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 2ః ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోసణమాసం కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీవో పద్మావతి తెలిపారు. పోసణమాసం కార్యక్రమాన్ని టీచర్లు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మొదటి వారంలో పోషణ ర్యాలీ, పిల్లల బరువు, ఎత్తు, జబ్బ చుట్టు కొలతలు తీసి అతి తీవ్ర లోప పోసణ, తక్కు లోప పోషణ పిల్లలను గుర్తించాలన్నారు. రెండవ వారంలో తల్లిపాల కార్యక్రమాలు అవగాహన, కిశోర బాలికలు, అరోగ్య సంస్థ వారిచే ఎనిమిక్ క్యాంప్ నిర్వహించాలని పేర్కొన్నారు. మూడవ వారం న్యూట్రా గార్డెన్ (పెరటి తోటల పెంపకం), మంచి అరోగ్యానికి యోగా, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి అందరు చేసే విధంగా చూడాలన్నారు. నాల్గవ వారంలో సంప్రదాయ వంటకాలపై అవగాహన క్యాక్రమాలు, స్త్రీల యొక్క అరోగ్యం వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించాలని తెలిపారు. ఈసందర్భంగా 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువులను సీడీపీవో పర్యవేక్షిచి టీచర్స్‌తో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, కమలాబాయి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

